# వడ్డెళ్ళ శేషయ్య



వడ్డెళ్ళ శేషయ్య ఆదెమ్మ, వీరయ్య దంపతులకు మొదటి సంతానం. వీరికి ఒక తమ్ముడు ముగ్గురుచెల్లెళ్లు కలరు. వీరు చదువుకోలేదు. చిన్నప్పటి నుండి వ్యవసాయం చేస్తూ వుండే వారు.

తాను నిరక్షరాస్యుడైనప్పటికీ తన మిత్రుడైన కీ. శే. పేరయ్య గారు గ్రామం లో పాఠశాలను స్థాపించాలని ప్రస్తావన తీసుకు రాగా తాను వ్యవస్థాపక కమిటీలో సభ్యునిగా చేరి ఆర్థికంగా ఎక్కువ మొత్తంలో సమకూర్చుతూ అన్ని విధాలా సహాయ సహకారాలందించారు. వడ్డెళ్ళ శేషయ్య గారు, వారి శ్రీమతి చెన్నమ్మ గారు శ్రీ వేణు గోపాల స్వామి పాఠశాల ప్రారంభించినప్పటి నుండి ఆర్థికంగా మరియు పాఠశాల నిర్మాణ పనులకు కార్మికులను సమకూర్చుటలోనూ ఎన్నో విధాలా సహకరించేవారు. వీరు 1988 లో కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోబడి 14.10.1999 వరకు కొనసాగారు. ఈ కాలంలో హెడ్ మాస్టారు గారికి పాఠశాల నడుపుటలో అన్ని విధాలా సహకారమందించారు. పాఠశాల పిల్లలును ఆటల పోటీలకు సన్నద్ధం గావించుటకు వ్యాయామ ఉపాధ్యాయులకునూ తగు రీతిగా సహకరించారు. ఈ కాలంలో పాఠశాల విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో వారి ప్రతిభతో రాణించారు. జీవితాంతము వరకు కమిటీ లో సభ్యులుగా ఉన్నారు. వీరు 98 సంవత్సరములు జీవించారు

గ్రామస్థుల నాడి వ్యవసాయం పట్ల ఎంతో ఎక్కువ మక్కువ కలిగిన వ్యక్తిగా తన శ్రీమతి గారైన చెన్నమ్మ గారి సహకారముతో గ్రామం సరిహద్దులలో ఉన్న గుండ్లకమ్మ నీటిని త్రాగునీటి, సాగునీటిని సమకూర్చి ఇతరుల అభ్యున్నతికి భార్యభర్తలిద్దరూ చేసిన కృషి స్వాగతిపబడినది.

కీ. శే. వడ్డెళ్ళ శేషయ్య వురఫు సూరయ్య చౌదరి గారు, ప్రకాశం జిల్లా చేకూరపాడు గ్రామములో వేంచేసియున్న శ్రీ వేణు గోపాల స్వామి దేవాలయ ట్రస్ట్ చైర్మనుగా పనిచేసి

దైవకార్యక్రమములు నిర్వహించుటయేకాక ఆలయ పునర్నిర్మాణానికి అంకిత భావంతో తన వంతు సహకారము ఒక పెద్ద రైతుగా విశేష కృషి చేసినారు. వ్యవసాయము పట్ల ఎక్కువ మక్కువ కల్గిన వ్యక్తిగా ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఎద్దులను పోషించి భారత దేశములోనే అత్యున్నత స్థానము కల్పించుటలో వీరి కృషిని ప్రశంసిస్తూ భారత దేశ 5వ రాష్ట్రపతి Dr. Fakhruddin Ali Ahmed గారి మన్ననలను పొందియున్నారు.

వీరికి 5 గురు కుమారులు ఒక కుమార్తె కలరు. పెద్దబ్బాయి వీరయ్య గారు డాక్టరు గా తూర్పు గోదావరి జిల్లాలో సేవలందిస్తున్నారు. మిగిలిన నలుగురు అబ్బాయిలు వ్యవసాయ వృత్తిలో స్థిరపడ్డారు. అమ్మాయి రంగమ్మను సంతనూతలపాడు నివాసి Dr. సింగయ్య గారితో వివాహం గావించారు. నాల్గవ కుమారుడు వర ప్రసాద్ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో గ్రామ సర్పంచిగా గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుత పాఠశాల కమిటిలో ట్రేజరర్ గా కొనసాగుతున్నారు